నిజం వ్రాయధం మా ధర్మం

# వేద

## విద్య, వైద్యం

విద్య | వైద్యం

11వ వార్షికోత్సవం ★ 2016 - 2026 ★ ధన్యవాదాలు!

T MEDIA | TELUGU DIGITAL | డిజిటల్ తెలుగు దినపత్రిక

స్థానికం • జాతీయం • అంతర్జాతీయం • ఆర్థికం • వ్యవసాయం • ఉద్యోగాలు • ఆరోగ్యం • విద్య • ఆటలు • వినోదం

www.tmedia.net.in | editor@tmedia.net.in | ఖమ్మం | తెలంగాణ | భారత్ | Follow us:

## నీట్, జేఈఈలకు ఫ్రీ కోచింగ్

100% FREE COACHING

NEET JEE 2027



**టీ మీడియా, ఆగస్టు 13, హైదరాబాద్ బ్యూరో : :**
ఇంటర్‌మెడియట్ పూర్తి చేసిన బీసీ విద్యార్థులు వైద్య, ఇంజినీరింగ్ ఎంట్రన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి, ప్రముఖ ఇంజినీరింగ్ సంస్థలు, వైద్య కళాశాలల్లో సీట్లు సాధించేలా మహాత్మా జ్యోతిబా పులే తెలంగాణ బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాలు చర్యలు చేపట్టాయి.
నీట్-యూజీ, జేఈఈ 2027కు గాను ఫ్రీ లాంగ్‌టర్మ్, రెసిడెన్షియల్ ట్రైనింగ్ అందిస్తున్నారు.

### ఎంపిక విధానం
మెరిట్, సీట్ల లభ్యత ఆధారంగా అడ్మిషన్లు. దరఖాస్తుల సంఖ్య ఆధారంగా స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది.

### రెండు కేంద్రాల్లో శిక్షణ
బాలికలకు : నాగోల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)
బాలురకు : అబ్దుల్లాపూర్‌మెట్ సీవోఈ కాలేజ్

### దరఖాస్తు గడువు
ఆగస్టు 9 నుండి దరఖాస్తులు స్వీకరణ ప్రారంభం.
ఆగస్టు 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

### అవకాశాలు
- బాలికలకు : నీట్ లో 100, జేఈఈ లో 40 సీట్లు
- బాలురకు : నీట్ లో 50, జేఈఈ లో 50 సీట్లు

### ప్రత్యేక సౌకర్యాలు
- ✓ ఉచిత వసతి
- ✓ ఉచిత స్టడీ మెటీరియల్
- ✓ నిపుణులైన అధ్యాపకులు
- ✓ మాక్ టెస్టుల, గ్రాండ్ టెస్టుల
- ✓ వ్యక్తిగత సలహాలు, మార్గదర్శకాలు

దరఖాస్తు కోసం వెబ్‌సైట్
https://mjptbcadmissions.org

## పదో తరగతి అర్హతతో ఉద్యోగాలు

చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పదో తరగతి, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అర్హతతోనే ఉద్యోగాలు.
భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ, శిక్షణ తరువాత ఉపాధి అవకాశాలు.

దరఖాస్తు చివరి తేదీ ఈ నెల 15

### అందుబాటులో ఉన్న కోర్సులు

#### 1. సోలార్ టెక్నీషియన్
- **అర్హత:** పదో తరగతి, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్
- **శిక్షణ కాలం:** 70 రోజులు
- **సీట్లు:** 30
- **ఫీజు:** రూ.200 (లేబర్ కార్డు కలిగి ఉంటే)



**ఉద్యోగ అవకాశాలు:** కుప్పం నియోజకవర్గంలో సోలార్ ప్లాంట్లు అధికంగా వస్తున్నాయి. స్థానికంగా ఉద్యోగాలు అవకాశాలు.

#### 2. ప్లంబర్
- **అర్హత:** పదో తరగతి, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్
- **శిక్షణ కాలం:** 70 రోజులు
- **సీట్లు:** 30
- **ఫీజు:** రూ.200 (లేబర్ కార్డు కలిగి ఉంటే)



**ఉద్యోగ అవకాశాలు:** బెంగళూరులోని నిర్మాణ కంపెనీలలో, అమరావతి ప్రాంతంలో మంచి ఉద్యోగా అవకాశాలు.

#### 3. తాపీ మేస్త్రీ
- **అర్హత:** లేబర్ కార్డు కలిగి ఉండాలి
- **శిక్షణ కాలం:** 15 రోజులు మాత్రమే (రోజుకు రూ.300 గౌరవ వేతనం)
- **సీట్లు:** 30



**ఉద్యోగ అవకాశాలు:** నిర్మాణ రంగంలో డిమాండ్ ఎక్కువ. తాపీ మేస్త్రీలకు మంచి ఉపాధి అవకాశాలు.

అధిక వివరాలకు సంప్రదించండి:
9440555713, 9014533201

## కారుణ్య నియామకాల వెనక భారీ కుంభకోణం




- కడప జిల్లాలో భారీ ఉద్యోగ కుంభకోణం వెలుగుచూసింది.
- కారుణ్య నియామకాల పేరుతో నిరుద్యోగులకు వల వేసి నిలువునా మోసం.
- ప్రభుత్వ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించారు.
- ఈ అక్రమాలకు పాల్పడిన ఇద్దరు జెడ్పీ ఉద్యోగులను కడప పోలీసులు అరెస్టు చేశారు.

కడప జిల్లా ఎస్పీ సచికేత్ విశ్వనాథ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.

### రూ. 2 కోట్లు దండుకున్న కేటుగాళ్లు
- ఒక్కొక్కరి నుంచి రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు వసూలు.
- 25 మంది నుంచి సుమారు రూ. 2 కోట్లు వసూలు చేశారు.
- నకిలీ నియామక పత్రాలను సృష్టించి, అధికారుల సంతకాలు ఫోర్జరీ చేశారు.
- 25 మందికి జిల్లాలోని వివిధ చోట్ల పోస్టింగ్‌లు ఇచ్చారు.

అరెస్టైన వారు



సయ్యద్ మస్తాన్ వల్లి
జూనియర్ అసిస్టెంట్ (జెడ్పీ)



శ్రీనివాస్ రెడ్డి
సీనియర్ అసిస్టెంట్ (జెడ్పీ)

నిజమైన పేదల కల నకిలీగా మార్చిన కేటుగాళ్లు... చట్టం ముందు నిలబడ్డారు.

అవినీతికి పాల్పడేవారిని వదలం - చట్టపర చర్యలు తప్పవు — జిల్లా ఎస్పీ సచికేత్ విశ్వనాథ్